విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

కలెక్టర్‌గా హరినారాయణ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన యం.హరి నారాయణన్ బుధవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా నూతన కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కావలి ఆర్‌డిఓ శీనా నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి షఫీ మాలిక్, స్వాగతం పలికారు. జాయింట్ కలెక్టర్ వద్ద నుంచి పదవీ బాధ్యత చేపట్టిన నూతన కలెక్టర్ హరి నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రంగాలకు చెందిన అభివృద్ధి చేసేందుకు జిల్లా అధికారుల యంత్రాంగం సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యం: ఎస్పి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు జిల్లా యస్పిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టరు తిరుమలేశ్వర రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పోలీసులకు నేర నియంత్రణ అదుపు చేసేందుకు ప్రజలు సహకారం ఎంతో అవసరం అన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడమే లక్ష్యం అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమీక్షా సమావే శాలు నిర్వహించి కేసుల పెండెన్సీ తగ్గించటం, రౌడీ షీటర్స్, నేరస్థులపై నిరంతర ప్రత్యేక నిఘాప్రజా సమస్యల పరిష్కారం, పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా మన్నారు. అనం తరం పోలీసు అధికారులు, యస్‌బి, డిసిఆర్‌బి పోలీసు కార్యాలయ సిబ్బంది, అసోసియేషన్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కసుమూరు దర్గా అభివృద్ధికి అన్ని చర్యలు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కసుమూరు దర్గా అభివృద్ధికి అన్ని చర్యలు చేపడు తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రఖ్యాతగాంచిన కసుమూరు దర్గా అభివృద్ధికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం కసుమూరు దర్గాను సందర్శించిన మంత్రి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. తొలుత దర్గాకు విచ్చేసిన మంత్రికి దర్గా ముజావర్లు, ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎంతో పవిత్ర మాసమైన రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, క్రమశిక్షణతో మెలగడం, ఒకరికి ఒకరు సాయపడడం, శాంతి, సమానత్వం వంటి అంశాలను పెంపొందించడమే అన్ని మతాల సారాంశం అని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింలకు తామంతా భరోసాగా ఉంటామని చెప్పడానికే ఈ ఇఫ్తార్ విందులో ప్రతి ఒక్కరూ సోదర భావంతో పాల్గొంటారన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడిచి ముక్తిని ప్రసాదించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. తాను ఏ కార్యక్రమం చేపట్టినా కసుమూరు దర్గా నుంచే చేపడుతానని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. అలాగే కోవిడ్ కారణంగా దర్గా అభివృద్ధి పనుల్లో కొంత జాప్యం జరిగిందని, దర్గా అభివృద్ధి పై వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషా తో చర్చించామని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోదర్గాముజావర్లు,ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వేలాది మంది అభిమానులు, ఉపాధ్యాయులు మధ్య ఎమ్మెల్సీగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గుంటూరు జిల్లా వెలగపూడి శాసన మండలి ప్రాంగణంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. వేలాది మంది అభిమానులు, ఉపాధ్యాయ మిత్రులు మధ్య తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..తన పై ఎంతో నమ్మకం ఉంచి చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఉపాధ్యాయు లు తనను గెలిపించడం ఎంతో బాధ్యతను పెంచిదన్నారు.6 సంవత్స రాల పాటు ప్రైవేటు విద్యా సంస్థలకు అండగా ఉంటూ..ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు, సజ్జల రామకృష్ణ రెడ్డి ,శాసన మండలి చైర్మన్ మోషేనురాజు,సీనియర్ శాసన మండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి , ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లూరులో రైల్వే గేట్ల వద్ద మరమ్మతులు

- గేట్లు మూసివేత, వాహనదారుల తీవ్ర ఇక్కట్లు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కొండాయ పాలెం గేట్, కెఎన్‌ఆర్ స్కూల్ వద్ద , బివి నగర్ గేట్, వేదయపాలెం గేట్ ఒకేసారి మూసివేసిన రైల్వే అధికారులు ముందు ఈ విషయం తెలియక గేటు, గేటు వద్దకు వెళ్లి నిరాశతో వెను తిరుగుతున్న వాహన దారులు నెల్లూరు నగరాన్ని ఇరు వైపులా కలుపుతూ పలుచోట్ల రైల్వే గేట్ లు ఉన్నాయి. ఈ రైల్వే గేట్లు వద్ద ఒకేసారి మరమ్మతు పనులు నిర్వహించడంతో ఈ విషయం తెలియక వాహనదారులు కొండాయ పాలెం గేటు వద్దకు వెళ్లి అక్కడ రిపేర్ ఉండడంతో బీవీ నగర్ గేటు వద్దకు వెళ్లి అదీ రిపేరు కావడం తో వేదాయపాలెం గేటు వద్దకు వెళ్లి అదీ మూసేయడం తో నిరాశగా వెను తిరుగుతూ అయ్యప్ప గుడి ఫ్లైఓవర్ వద్దకు వెళుతూ తమ గమ్య స్థానాలకు చేరుతున్నారు. ఇటు నుండి వెళ్లేవారు కూడా మాగుంట లేఅవుట్ వద్ద వున్న అండర్ బ్రిడ్జి వద్ద కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైల్వే వారు ముందుగా సమాచారం తెలియజేస్తే ఈ కష్టాలు తప్పేవని వాపోతున్నారు.

ప్రతి విద్యార్థి ముఖంలో చిరునవ్వు చూడాలి

- రాష్ట్ర విద్య సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్

విశాలాంధ్ర -ఉదయగిరి: ప్రతి విద్యార్థి ముఖంలో చిరునవ్వులు చూడాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ ప్లానింగ్ అధికారి సిహెచ్ వాసుదేవరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయగిరి సీతారాంపురం మండలాల్లో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా విద్య సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడ లేని విధంగా పాఠశాలల్లో విద్య ఉన్నతికి పాఠశాలల్లో మౌలిక వసతులపై అదనపు తరగతి గదుల నిర్మాణంపై ఆరా తీశారు. జగనన్న విద్య కానుక ద్వారా 8 రకాల వస్తువులు పంపిణీ చేస్తున్నందున విద్యార్థులు తల్లిదండ్రులపై భారం తగ్గిం దన్నారు. విద్యా సంవత్సరం ఆరంభం లోనే విద్యార్థులకు విద్యా కానుక అందేలా చర్యలు తీసుకో వాలన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం దిగ్విజయంగా పూర్తి చేసిం దన్నారు. విద్యార్థికి నూతన హంగులతో జెవికె కిట్లు పంపిణీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. విద్యార్థులకు సరైన సైజులో బూట్లు అందజేసే ప్రక్రియ ద్వారా ఇట్స్ పేపర్ పై కొలతలు తీయడం స్వయంగా ఆయన పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులు రాష్ట్ర ముఖ్య మంత్రికి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గత మూడు సంవత్సరాల లోటుపాట్లను గుర్తించి రానున్న విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా అడ్వైజర్ జిల్లా మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, అధికారి జికాడమీ, మోనిటర్ అధికారి జి సుధాకర్ బాబు, కమ్యూనిటీ మోబిలైజర్ అధికారి కే పెంచలయ్య, మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన 'గడప గడప' సంబరాలు

విశాలాంధ్ర - కావలి: "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం 100 వ రోజుకు చేరుకున్న సందర్భంగా బుధవారంపట్టణంలోని పాతఊరులో నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "గడప గడపకు మన ప్రభుత్వం"100వ రోజు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి అత్యంత ఆప్తులు, మా సోదరుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రావడం ఎంతో సంతోష దాయకంగా ఉందన్నారు. అలాగే కావలి నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలకు త్రాగునీటి వాటర్ ప్లాంట్స్ ను ఏర్పాటు చేసిన ఘనత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నకి దక్కుతుందని అన్నారు. మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయానికి రంగానికి ఎక్కువశ్రద్ధ చూపుతున్నారని, నాడు-నేడు ద్వారా స్కూళ్ళ అభివృద్ధి పరిచేందుకు రూ.55 వేల కోట్లు చెల్లించారని,పేద బడుగు బలహీన వర్గాల అక్కా చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు, అవ్వ తాతలకు, నవరత్నాలలో చెప్పిన విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అలాగే కావలి నియోజకవర్గానికి రెండవ కారు పంట వేసుకునేందుకు నీళ్లు సంవృద్ధిగా ఉన్నాయని, చెరువులన్నీ నిండి ఉన్నాయని, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించి కావలి నియోజక వర్గాన్ని కనకపట్నం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రసాద్ యాదవ్, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నెల్లూరు జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షుడు కనమర్లపూడి నారాయణ, కావలి ఎంపీపీ కొండమ్మ, జడ్పీటీసీ జంపాని రాఘవులు, రాష్ట్ర వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ సెక్రటరీ కుందుర్తి శ్రీనివాసులు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనిగర్ల మహేంద్ర యాదవ్, షాహుల్ హమీద్, రాష్ట్ర గౌడ్ సంఘ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మాజీ పట్టణ మహిళా మండలి అధ్యక్షురాలు పోసుగోటి అనురాధ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాడి రైతుల కోసం మరో సంక్షేమం...
వైఎస్సార్ సంచార పశువైద్యశాల ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మర్రిపాడు: పాడి, పంటలు సాగు చేస్తున్న రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను చేపట్టారని, పాడి రైతులను ఆదుకునేందుకే వైఎస్సార్ సంచార పశు వైద్యశాలను ప్రారంభించారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పొంగూరుకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వైఎస్సార్ సంచార పశువైద్యశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాడిపై ఆధారపడి జీవించే రైతుల సౌలభ్యం కోసం వైఎస్సార్ సంచార పశు వైద్యశాలను ఏర్పాటు చేశారని, 1962 నెంబరుకు ఫోన్ చేయడం ద్వారా వాహనంలో వైద్యుడు, ఒక సహాయకుడు రైతుల వద్దకే వచ్చి వైద్యసేవలు అందిస్తారని, ఈ వాహనాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర- కలువాయి :కలువాయి మండలంలోని పెన్న బద్దెవోలులో ప్రాథ మి క పాఠశాలలో ఎస్ సి వార్షికోత్సవ దినోత్సవం నిర్వహించారు. ముందు సరస్వతి పూజ నిర్వహించి అనంతరం విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి వెంకటలక్ష్మి, దూల్ల ఆదె మ్మ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోగుల మహా లక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఓబులేసు, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, సి ఆర్ పి నాగేశ్వరరావు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర -కలువాయి :కలువాయి మండలం లోని చిన్న గోపవరం సచివాలయం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు కలువాయి జడ్పీటిసి బులగాకుల అనిల్ కుమార్ రెడ్డి , వైస్ ఎంపీపీ పంగా పెంచల నర్సారెడ్డి, సర్పంచ్ ఓబులమ్మ, ఉప సర్పంచ్ బోయిళ్ళ వెంకట రత్నారెడ్డి, వైసీపీ నాయకులు గంగవరపు రమణారెడ్డి, బోయిళ్ళ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

రాపూరులో 'జగనన్న నువ్వే మా భవిష్యత్'

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లో ఆరు వ రోజు బుధవారం జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం కోత్తపెటలో తిరుప తి జిల్లా వైసిపి అధ్యక్షులు, వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు రాపూరు స్థానికులు మేరీగ మురలీధర్ ఆదేశాలతో, పాప కన్ను బాబాయి అబ్బా యి లైన,పాపకన్ను మధుసూధ న రెడ్డి, పాపకన్ను దయాకర్ రె డ్డి, బత్తిన పట్టాభి రామి రెడ్డి పర్వేక్షణ లో రాపూరు మండల జె.సి.ఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి అధ్వార్యాన రాపూరు పట్టణంలో రాపూరు సచివాలయం-1 కన్వీ నర్లు మాదమాల పిచ్చిరెడ్డి , దమ్మాయి రమణయ్య,మాజీ రాపూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వేంకట సుబ్బ య్య లు జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమంలో భా గంగా నువ్వే మా నమ్మకం జగ న్ అని ప్రతి కుటుంబ సభ్యుల కు ప్రభుత్వం అందించిన సంక్షే మ పథకాల గురించి వివరించి ఇంటి యజమాని అంగీకారంతో డోర్ స్టిక్కర్ ,మొబైల్ స్టిక్కర్ అంటించి 8296082960 మొబైల్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ యువ నాయకుడు డాక్టర్ మస్తాన్ బాబు,లోకేష్, నాయకులు వాలంటీర్లు, గృహ సారధు లు పాల్గొన్నారు.

గ్రామస్థులతో డీఎస్‌పి భేటి

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలో ని సుబ్బారాయుడు సత్రం గ్రామస్థులు గత కొన్ని రోజులుగా తమ గ్రామానికి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్దంటు టెంట్లు వేసుకొని నిరసన చేపడుతున్న విషయం విదితమే. అయితే గ్రామస్థుల అంతా ఏకమై ఈ నిరసన విషయం పలువురు అధికారులు కు విన్నవించుకున్నారు. వారు గ్రామస్థుల కు నచ్చచెప్పే ప్రయత్నం చేసి విఫలం కావడంతో రంగ ప్రవేశం చేసిన కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాసరావు, ఉలవపాడు ఎస్ ఐ తిరువీదుల త్యాగరాజు సుబ్బరాయుడు గ్రామం చేరుకొని గ్రామస్థుల తో సమస్య గురించి ఆరా తీసి నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. గ్రామస్థులు అంతా ఒకే మాట మీద వుండి వేస్తే ఫ్లై ఓవర్ వేయండి లేదంటే ఏమి వద్దు అంటూ కారకండిగా చెప్పడం తో ఈవిషయం పై అధికారులకు తెలుపుతామని చెప్పి వెళ్లారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: జగనన్నే రాష్ట్ర ప్రజల నమ్మకం మరో మారు రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణం చేస్తారని మండల మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దాసరపల్లి గ్రామపంచాయతీలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రతి కుటుంబానికి లక్షలాది రూపాయలు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. ఈ సందర్భంగా చేజర్ల ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యులు మాట్లాడి సంక్షేమ పథకాలపై అరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రతి ఇంటికి జగనన్న మా నమ్మకం అనే స్టిక్కర్ అంటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మూడు ఆంజనేయులు , సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దిన్, ఎంపిటిసి సుభాన్, మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, మాజీ మండల ఉపాధ్యక్షులు బాలిపోయిన శ్రీనివాస్, జిల్లా యువజన కార్యదర్శి చేజర్ల సుధాకర్ వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఆనేమడుగులో గడపగడప కు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం ఆనేమడుగు పంచాయతీ ఆకుతోట గ్రామంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. 100వ రోజు అయిన బుధవారం ఆయన గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేతలు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-అనుమ సము ద్రం పేట: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో పాటు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్ష జాయిన్ డైరెక్టర్ సిహెచ్ వాసుదేవరావు విద్యార్థు లకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని పరిస్థితులను ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న భోజన వసతులు విద్య తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా భోజనాలు పెడుతున్నారని ఎలాంటి ఇబ్బందులు లేవని విద్యార్థులు అధికారులు దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. విద్యతోనే పేదరికం అంతం చేయవచ్చని ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపీసి ఉషారాణి అకాడమిక్ మానిటర్ ఆఫీసర్ సుధీర్ బాబు, సీఎం ఓ పెంచలయ్య , స్పెషలాఫీసర్ శ్రీ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాపూరు ఎంపిపిగా బాధ్యతలు చేపట్టిన ప్రసన్న

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చెన్ను బాలకృష్ణారెడ్డి ఆకస్మిక మరణంతో,మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గా వైస్ ప్రెసిడెంట్ అయిన కుమ్మరి గుంటప్రసన్నాను తాత్కాలిక ఎంపిపిగా ఎన్నిక కావడంతో బుధవారం ప్రసన్నా మండల కార్యాలయం చైర్మన్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టా రు. జాతీయ గ్రామీణ ఉపాది హా మీ పథకం పై సమీక్షా జరిపి గ్రా మాలలో జరుగుతున్నా పనుల పై ఎపిఓ చంద్రాని అడిగి తెలు సు కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకు లు నల్లవల్ల వేంకటరమణారెడ్డి, సయ్యద్ సయ్యిద్,పెంచలరెడ్డి, మూరంరెడ్డి మధుసూదన్ రెడ్డి, రేవూరి రామచంద్రయ్య, తూమాయి మోహన్, కూని పోగు కన్నయ్య, స్వీట్ చాన్ బాషా,బొజ్జన పల్లి వినయ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఇదేంఖర్మ -మన రాష్ట్రానికి'పె అబ్దుల్ అజీజ్ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పునఃప్రారంభం ఇదేం ఖర్మ కార్యక్రమం నిరంతర ప్రక్రియ నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిశీలకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి లు నెల్లూరు రూరల్ నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ల ఇంఛార్జి లతో " ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమం " పై సమీక్ష నిర్వహించారు.ఎమ్మెల్సి ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని తిరిగి పునఃప్రారంభించాలని అందుకు అనుగుణంగా షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వ అసమర్ధతను తెలియజేయాలని వారి సమస్యలు మనకు చెప్పుకునేలా భరోసా కల్పించాలని అన్నారు.అనంతరం ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్ మరియు టెలిగ్రామ్ బాట్ వాడకంపై క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలకు ప్రొజెక్టర్ పై శిక్షణ ఇచ్చారుఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూకార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్ జాబితాలో అవకతవకలు సృష్టించి ఎన్నో దౌర్జన్యాలు పాపాలు చేశారని, వారు సృష్టించిన అవకతవకలను బయటకు తీయటమే పెద్ద సమస్య గా మారిందని అన్నారు.ఎలక్షన్ కమిషన్ అధికారుల చేత ఓటర్ జాబితా సిద్ధమవుతుందని అయితే ఓటర్ల చేర్పులకు బిఎల్వోలు ఉపయోగపడుతున్నారే గాని ఓటర్ల తొలగింపులో మనకెందుకులేఅన్న చందంగావ్యవహరిస్తున్నారని అన్నారు.పట్టభద్రులు ఓటు వేయాల్సిన ఎమ్మెల్సి ఎన్నికల్లో పదో తరగతి పాస్ అవ్వని వారు కూడా ఓట్లు వేశారని, వ్యవస్థ ఇంతలా దిగజారింది అనడానికి ఎమ్మెల్సి ఎన్నికలే నిదర్శనమని అన్నారు.కేవలం ఒకటి లేదా రెండు శాతం ఓట్లతోనే రాష్ట్ర పరిస్థితి రాష్ట్ర భవిష్యత్తు తారుమారైపోతాయని, అందుకే ఎన్నికలకు ఏడాది ముందు నుంచే ఓటర్ జాబితాపై కసరత్తులు చేస్తున్నామని దొంగ ఓట్లు తొలగించే ప్రయత్నాలు, చేస్తున్నామని అన్నారు.తెలుగుదేశం పార్టీ తరఫున కుటుంబ సాధికార సారాధులను నియమిస్తున్నామని, వారు ప్రజలకు అండగా ఉంటారని, ప్రజలు వారిపై జరుగుతున్న అన్యాయా లను చెప్పడానికి కూడా భయపడుతున్నారని వారి కోసం కుటుంబ సాధికార సారదులను నియమించడం తప్పడం లేదని అన్నారుప్రజలు వారి సమస్యలు తెలిపితే వాటి పరిష్కారం కోసం కుటుంబ సాధికార సారథులు కృషి చేస్తారని, తెలిపారు. ఓటుతో తమ తర్వాతలు మారుతాయి అన్న వాస్త వాన్ని ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలతో ప్రజలు గ్రహించారని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీని గెలిపిస్తారని అన్నారు.ఇదేం ఖర్మ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలతో మమేకం కావడం కూడా నిరంతర ప్రక్రియని అన్నారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి, లు యూనిట్ ఇంఛార్జి లు పాల్గొన్నారు.

పవిత్రత ఉట్టిపడేలా నృసింహుని బ్రహ్మోత్సవాలు: నేదురుమల్లి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలోని పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు పై అధికారుల సమీక్ష సమావేశం లో వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి, ఎమ్మెల్సీ మెరిగ మొరళీ ధర్ ముఖ్య అతిథి లు గా పాల్గొన్న సమావేశంలో పవిత్రత ఉట్టి పడేలా పెంచలకోన క్షేత్రంలో మే నెల 1 నుంచి 7వ తేదీ వరకు జరిగేశ్రీవారిబ్రహ్మోత్స వాలను విజయవంతంగా పూర్తి చేయా లని వెంకటగిరి నియోజ కవర్గ సమన్వయకర్త నేదురుమ ల్లి రామకుమార్ రెడ్డి అధికారు ల కు సూచించారు. పెంచలకోన లోని టీటీడీ కల్యాణ మండపం లో ఎమ్మెల్సీ మెరిగ మురలీధర్, నెల్లూరు ఆర్డీఓ మాలోల తో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేదురు మల్లి మాట్లాడుతూ వేసవి దృష్ట్యా భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా మంచి నీటి వసతి. చలువ పందిళ్లు వేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుం డా చూడాలని ఆదేశించారు. రాయలసీమ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తార ని, ఆ మేరకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు లు నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాం తాల నుంచి క్షేత్రానికి వచ్చే రహదారులు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలన్నారు. క్షేత్రానికి సమీపం లోని మద్యం,కల్లు దుకాణాలను పూర్తిస్థాయిలో కట్ట డి చేయాలని,ఎలాంటి విపత్క ర పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు నిఘా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన చో ట సీసీ కెమెరాలు ఏర్పాటు చే యాలన్నారు. పారిశుధ్య పను ల కోసం వెంకటగిరి మున్సిపల్ సిబ్బందిని నియమించే అంశా న్ని పరిశీలిస్తామన్నారు.ఈసమీ క్షలో జిల్లాలోని పలుశాఖలఅధి కారులు జిల్లా దేవదాయ శాఖ ఏసీశ్రీనివాసులురెడ్డి, పెంచలకోన దేవస్థానం ఈవో జనార్దన్ రెడ్డి, ఆలయ చైర్మన్ చెన్ను. తిరుపాల్ రెడ్డి,మాజీ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపకన్ను మధుసూదన్ రెడ్డి, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచ లకోన దేవస్థాన పాలకవర్గ మా జీ చెర్మన్,వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీం ద్ర రెడ్డి,తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీఓవీరాజు,వేపినాపివైద్య ధికారి సూర్య ధర్మేంద్ర,ఆర్టీసీ డీఎం అనిల్,సీఐ కోటేశ్వరరా వు, ఎస్సై కాంతి కుమార్,వివిధ శాఖల అధికారులు, దేవస్థానం సిబ్బంది ట్రస్టీలు, పాల్గొన్నారు.

తండ్రిని కోల్పోయిన వాలంటీరు పిల్లలకు ఎన్ఎస్ఆర్ అండ

విశాలాంధ్ర- విడవలూరు : విడవలూరు కామాక్షి నగర్ కు చెందిన వాలంటీర్ ముంగర సుధారాణి భర్త ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందడంతో నాయకులు ద్వారా తన దృష్టికి తీసుకురావడంతో వాలంటీర్ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని తన తండ్రి స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముంగర స్ఫూర్తి కు రూ.25 వేలు ముంగర వెంకట గణేష్ కు రూ.25 వేలు మొత్తం రూ.50 వేల రూపాయలను విడవలూరు కెనరా బ్యాంకులో ఇద్దరు పిల్లలకు 18 సంవత్సరాలు వచ్చేంతవరకు ఫిక్స్ డిపాజిట్ చేయించి ఆ పత్రాలను కోవూరు శాసనసభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పిల్లల తల్లికి అందించారు.

బిజెపి బూత్ స్వసక్తకరన్ అభియాన్

విశాలాంధ్ర-రాపూరు:రాపూ రు లోని తెలుగుగంగ అతిథి గృహంలో బుధవారం వెంకట గిరి నియోజక వర్గ కన్వీనర్ ఎస్ఎస్ఆర్. నాయు డు ఆధ్వ ర్యంలో బూత్ స్వసక్తికరన్ అబి .యాన్ కార్యక్ర మం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఎస్. ఆర్. నాయుడు మాట్లా డుతూ ఈ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే బీజేపీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని అదే విధంగా కేంద్ర ప్రభుత్వంప్రవేశపె ట్టినటువంటి అనేక పథకాల గు రించి,వాటి ప్రయోజనాల గురిం చి క్షుణ్ణంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల అధ్యక్షుడు దూడల పెంచల య్య, మండల ప్రధాన కార్యద ర్శి తిక్కమనేని వెంకటరత్నం నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సామర్ల జయ సింహా, మండల కిసాన్ మోర్చ అధ్యక్షు లు ఆదిరెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షుడు వెలిగింటి ప్రదీప్ రెడ్డి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కృపావతి, బాబులు, సుబ్రహ్మణ్యం, శివ, పెంచలయ్య తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సమావేశంలో
సంబంధం లేని వ్యక్తులు ప్రమేయం: నేదురు మల్లి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని తెలుగు గంగ అతిథి గృహంలో బుధవారం తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకు మార్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం జరిగిన సర్వసభ సమావేశంలో ఎంపిపి బాలకృ ష్ణారెడ్డి చనిపోవడంతో అయన కి శ్రద్ధాంజలి ఘటించామని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బాధాకర విషయం ప్రభుత్వ పరంగా జరగాల్సిన సమావేశంలో ,ఇంట్లో విషయం లాగా సంబంధం లేని వ్యక్తులు రావడం ఏదేదో ప్రకటించడం అధికారంగా ఇన్చార్జి ఎంపిపి నా కూర్చోని పెట్టడం వారి పని కాదని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఆనం రామనారాయణరెడ్డి పక్కన పెట్టి, సమన్వయ కర్త గా తనను నియమించారని నేదురు మల్లి రాంకుమార్ రెడ్డి ప్రెస్ మీట్ లో పలువిషయ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపకన్ను బాబాయ్ అబ్బాయ్ లైన పాపకన్నుమధు సూధన్ రెడ్డి,పాపకన్ను దయాక ర్ రెడ్డి, శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారి టబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశి ధర్ రెడ్డి,డి.ఎల్.నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహరెడ్డి, ఏటూ రు విజయశేఖర్రెడ్డి, కలపాటి మ ధుసూధన్ రెడ్డి,ఉమామహేశ్వ ర రెడ్డిపెంచల స్వామి, కొండయ్య యాదవ్, వరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో అందరికి సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మర్రిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మర్రిపాడు మండలంలో పొంగూరులో ఆయన పర్యటించారు. తొలుత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఇంటింటికి వెళ్లి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల కాలంలో అందచేసిన సంక్షేమ పథకాల బ్రోచర్లను అందచేసి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలు , గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు.ఎమ్మెల్యే పర్యటనలో చుక్కల భూముల సమస్యలను గురించి ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించారు.చుక్కల భూముల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే జీఓ నెం.163ను విడుదల చేసిందని, సమస్య తెలిపిన వారి భూ రికార్డును పరిశీలించి మీ సమస్య పరిష్కారమైందని, వెంటనే రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు.అదేవిదంగా గ్రామంలో చేనేత మగ్గాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతన్నలను ఆదుకునేందుకు నేతన్న నేస్తం పథకం ద్వారా వారిని ఆదుకుంటున్నా రన్నారు.పలువురు భూ సమస్యల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకురావడంతో ఈ నెల 22వ తేది ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ, మండల రెవెన్యూ అధికారులతో సమీక్ష జరుగుతుందని, అక్కడ సమస్యలపై ప్రత్యేకంగా సమీక్షిస్తామని తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సామాజిక, ఆర్థికంగా అణగారిన ప్రజలను అభివృద్ధిలో నడిపేందుకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు.ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన మర్రిపాడు మండలంలో గతంలో వ్యవసాయ రంగం చాలా వెనుకబడి ఉండేదని, అలాంటి వారి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా నిధి ద్వారా ముందస్తు పెట్టుబడి అందించి వారికి వ్యవసాయంపై మొగ్గుచూపేలా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లోగ్రామ సర్పంచ్ పార్లపల్లి రవణమ్మ, వైసీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి,మండల సచివాలయ కన్వీనర్ మోహన్ రెడ్డి,పొంగూరు వైసీపీ నాయకులు ఉర్లగంటి శ్రీనివాసులు రెడ్డి, పార్లపల్లి కొండారెడ్డి, చిన కొండయ్య, కృషయ్య, మండల వైసీపీ సీనియర్ నాయకులు, శ్రీనివాసులు నాయుడు, మాధవ్ రెడ్డి,కృష్ణ ప్రసాద్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,మాదాల సుబ్బారావు, సర్పంచ్లు , హరితేజ, శ్రీనివాసులు,వైసీపీ సోషల్ మీడియా మండల కో కన్వీనర్ ఓంకారం శివ మరియు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ఎస్పీ మర్యాద పూర్వక భేటీ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో జిల్లా నూతన ఎస్పీ తిరుమలమేశ్వర్ రెడ్డి నెల్లూరు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాంతి భద్రతలకు సంబంధించి పలు అంశాలను వారు చర్చించారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో తనకు పరిచయం ఉందని గతంలో నెల్లూరు రూరల్ లోడిఎస్పీగా పనిచేశానని ఆయన తెలిపారు. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదని తిరుమలమేశ్వరరెడ్డి తెలిపారు.

మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక విప్లవోద్యమ పితామహులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాళులు అర్పించారు. సామాజిక విప్లవోద్యమ పితామహులు, గొప్ప సంఘ సంస్కర్త అయిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నెల్లూరులోని తమ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు, సాధికారత కోసం చేసిన కృషిని కొనియాడారు.

ఇన్‌చార్జ్ తహశీల్దారు బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహశీల్దార్



విశాలాంధ్ర-చిట్టగుంట: బోగోలు మండలంలో తహశీల్దార్ గా బాధ్యతలు నిర్వహించిన ఆనాటి లక్ష్మీనారాయణ ఇటీవల మనుబోలు మండలానికి బదిలీ కావడంతో బుధవారం ఆ బాధ్యతలను ప్రస్తుత డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు ఆయనను శాలువాలు, పూల మాలలతో అభినందించారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకానికి ఈ నెల15 చివరి తేదీ కావడంతో అభ్యర్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు వెంటనే ఇన్చార్జిని నియమించడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, డిప్యూటీ తహశీల్దారు స్వర్ణలత, సీనియర్ సహాయకురాలు విజయలక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

సమస్యలు.. సమాజాన్ని చూసి స్పందించాలి

- డాక్టర్ సోమిరెడ్డి జయప్రద



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమస్యలు సమాజాన్ని చూసి స్పందించాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సోమిరెడ్డి జయప్రద అన్నారు. బుధవారం అబ్బాయి ఎండింగ్ హోప్ చర్చిలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగం ఆస్తి అంతస్తు ఉన్నంత మాత్రాన ప్రజలకు అందరూ సహాయం చేయలేరని సహాయం చేసే గుణం ఉన్నవాళ్లు చాలా తక్కువ మంది ఉంటారని ఆమె అన్నారు. 16 నెలల నుంచి బ్రదర్ నిర్మల కుమార్ అనాథలకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడం అభినందనీయమన్నారు. బాధితులకు సహాయం అందించి నిర్మల్ కుమార్ పొందుతున్న ఆనందం అంతులేనిదని ఆమె కొనియాడారు. ఒకరికి సహాయం చేసినప్పుడు ఎంతో సంతృప్తి కలుగుతుందని ప్రతి ఒక్కరూ అందుకు ముందుకు రావాలని ఆమె కోరారు. బాధితులకు అనారోగ్యంతో ఉన్నవారికి సహకరించడం ఆదరిం చడం విధిగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 60 మందికి బలవర్ధకమైన ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ వరకు జరుగుతుందని బ్రదర్ నిర్మల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ కుమార్, ప్రముఖ రచయిత్రి సందడి అరుణ, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ఫాదర్ రాజ్ ఆర్‌యు సిస్టర్ రమా, సిస్టర్ జయ, మరియమ్మ, శశి, భూషణం క్రాంతి, మల్లీశ్వరి, మన్సూర పాల్గొన్నారు.

పెనుశిలలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పై సమీక్ష

ముఖ్య అతిథిలుగా నేదురు మల్లి, మేరీగ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన లో వెలిసిన పెనుశిల నరసింహస్వామి బ్రహ్మోత్స వాలు మే నెలలో జరుగనున్న సంద ర్భంగా ఏర్పాట్ల గురించి బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ అధికారు లతో నూ వివిధ డిపార్ట్మెంట్ల సంబంధించిన అధికారు లతోనూ, రాపూరు మండల నాయకులు, కార్య కర్తలతో చర్చించుటకు పెంచల కోన దేవస్థాన పాలక వర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి జనార్ధన రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షులు వెంకట గిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు స్థానికులు స్థానిక సంస్థల ఎంఎల్‌సి మేరిగ మొరళీధర్‌లు పాల్గొనే సమీక్షా సమావేశంలో మొద ట పెనుశిల లక్ష్మినరసింహ స్వామి ని దర్శించుకుని అనం తరం జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొని అధికారు లకు నాయకులకు, కార్యకర్తలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెంచలకోన దేవస్థాన మాజీ పాలకవర్గ చైర్మన్, రాపూరు మండల, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జీ డి.ఎల్.నారాయణ రెడ్డి, మండల నాయకులు, అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నా రు.

వాడ వాడలా 'జగన్ అన్న మా నమ్మకం..'

విశాలాంధ్ర-ముత్తుకూరు: జగనన్న మా నమ్మకం కార్యక్రమం బుధవారం మం డ లంలోని పలు గ్రామాల్లో జరి గింది. ముసునూరు వారి పాలెం లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ముసు కూ రు జనార్ధన్ రెడ్డి, సచివా లయం కన్వీనర్ పటాన్ సుభాన్, సోషల్ మీడియా కన్వీనర్ నడవడి అశోక్, గృహ సారథులు నడవడి రమేష్, పటా న్ అప్సర్, అన్నా వచ్చిన మనోహర్‌లు పాల్గొన్నారు. పంటపాలెంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు చెంగారెడ్డి, సర్పంచ్ ఆలపాక సీనయ్య, ఎంపీటీసీ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ బ్రహ్మానందం, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. ఈపూరు లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ అనంతరాజు సాయి శశిధర్, సచివాలయ కన్వీనర్ నెల్లంబాక నాగేశ్వరరావు, గృహ సారథులు జనార్ధన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తం అగ్రవర్ణాల పేదలకు ఎంతో తోడ్పాటు

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అగ్ర వర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన పేదలకు అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న ఈబీసీ నేస్తం అగ్రవర్ణాల్లోని పేదలకు ఎంతో తోడ్పాటు నందిస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. గురువారం ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి ఈబీసీ నేస్తం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభిం చగా, నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్ గా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, బీసీ కార్పొరేషన్ ఈడి బ్రహ్మానంద రెడ్డి, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అన్ని వర్గాల సంక్షేమానికి పరితపిస్తున్నారన్నారు. అగ్ర వర్ణాల్లోని 45 - 60 సంవత్సరాల మధ్య గల ఆర్థికంగా వెనుకబడిన మహిళల ఖాతాల్లో రూ.15,000 చొప్పున బటన్ నొక్కి నగదు జమ చేసిన ముఖ్యమంత్రికి జిల్లాలోని అక్క చెల్లెమ్మల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అగ్రవర్ణాల్లో పేద లందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. తొలుత ఈబీసీ నేస్తం పథకం ద్వారా జిల్లాలోని 32,097 మంది లబ్ధిదారులకు రూ. 48.14 కోట్ల రూపాయల పంపిణీ మెగా చెక్కును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈడి బ్రహ్మానంద రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, హ్యాండ్లూమ్స్ ఏడి ఆనంద్ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ కుమార్, ఈబీసి నేస్తం లబ్ధిదారులు పాల్గొన్నారు. ఓసీలకు కూడా పథకాలు ఇస్తారని ఊహించలేదని సిరి గార్డెన్స్ అల్లీపురానికి చెందిన వావిలాల ఉమాదేవి, ఓసీలకు కూడా పథకాలు వస్తాయని అనుకోలేదని, ఇప్పటివరకు మాకు ఎటువంటి పథకాలు లభించలేదని, ఓసీలకు కూడా ఈబీసీ నేస్తం ద్వారా రూ. 15 వేలు జమ చేసి ఆర్థికంగా ఆదుకుంటున్న జగన్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. మేము ఎవరిచుట్టూ తిరగకుండానే సచివాలయ వాలంటీర్ల ద్వారా నేరుగా నా ఖాతాలో నగదు జమ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మమ్మల్ని కూడా గుర్తించి సాయం చేయడం చాలా సంతోషంగా ఉందని నెల్లూరుకు చెందిన నాదెండ్ల సుధా మాధవి పేర్కొన్నారు. నెల్లూరులో తన భర్త రామాలయంలో పౌరోహిత్యం చేస్తున్నారని, ప్రతి ఏటా జగన్ బాబు ఈబీసీ నేస్తం ద్వారా అందిస్తోన్న రూ 15 వేలుల మా కుటుంబ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, అందరికీ మంచి చేస్తున్న జగన్‌ను అభినందించారు.

మంత్రిని కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని నూతనంగా నియమితులైన నెల్లూరు కలెక్టర్ హరి నారాయణ్ నెల్లూరులోని మంత్రి నివాసానికి వెళ్లి, మర్యాద పూర్వా కంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. నూతనంగా నియమితులైన కలెక్టర్ కి శుభా కాంక్షలు తెలియజేసి, జిల్లా అభివృద్ధిలో అందరం కలిసి భాగస్వామ్యులై, ప్రగతి పథాన నడిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ప్రభుత్వానికి మరింత పేరు, ప్రతిష్టలు ఇనుమ డింపచేసేలా పనిచేద్దామని మంత్రి కాకాణి కలెక్టర్‌కు సూచించారు.

ఖాళీగా ఉన్న ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యం లో నూతనంగా కలెక్టర్ గా వచ్చిన హరి నారాయ ణ కి వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భం గా ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లా డుతూ 2021 జులైలో ఎస్సి, ఎస్టి బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించి నాటి కలెక్టర్ హయాంలో నోటిఫికేషన్ విడుదల చేయగా 2022 మేలో మెరిట్ జాబితాను విడుదల చేశారన్నారు. ఈ జాబితాను నెల్లూరు జిల్లా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పెట్టారన్నారు. మెరిట్ లిస్టు తయారు చేసి దాదాపు11 నెలలు గడుస్తున్నా నేటికీ అధికారులు ఆ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపా రు. వాటి కోసం వందల మంది ఎదురు చూస్తున్నారని, దీనిపై ప్రస్తుత కలెక్టర్ విచారణ జరిపి వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు డు పవన్ కిషోర్, నగర అధ్యక్షుడు శివం వర్మ, జిల్లా సమితి సభ్యులు అబ్రహం, జమాల్, నాయకులు మౌళి, రాఘవేంద్ర, అవినాష్, కుమార్ పాల్గొన్నారు.

మంత్రి కాకాణి కు గుండాల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-మనుబోలు: వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి మనుబోలు మండలం కట్టువపల్లి గ్రామ యువనేత గుండాల ఆదినారాయణ బుధవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాకాని "గోవర్ధన్ రెడ్డి" అనే నేను అంటూ ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి మన ఆంధ్ర రాష్ట్ర రైతాంగ ముద్దుబిడ్డగా కాకాని గోవర్ధన్ రెడ్డికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే అహర్నిశలు శ్రమిస్తూ ముఖ్యంగా సర్వేపల్లి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతూ ముందుకు సాగుతున్న తమ అన్న కాకాణికి ఎప్పటికీ రుణపడి ఉంటా మని తెలిపారు. 'జై కాకానన్న.. జై జగనన్న..' అంటూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అడ్మిషన్లు

విశాలాంధ్ర-మర్రిపాడు: మండలం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2023- 24 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలి పారు. కస్తూ ర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రవేశంకు ఆరవ తరగతికి 40 సీట్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు ఖాళీలు ఉన్నాయని ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 29 లోపు హెచ్‌టిటిపిఎస్//ఏపి కెజిబివి. ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అనే వెబ్‌సైట్‌లో విద్యార్థులు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని లేదా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను సంప్రదిం చాలని ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలిపారు.

పెనుబర్తి లో 'జగనన్న నువ్వే మా భవిష్యత్'



విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లో ఆరవ రోజు బుధవారం పెనుబర్తి లో 'జగనన్న నువ్వే మా భవిష్యత్తు' కార్యక్రమం తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు వెంకటగిరి నియోజవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి , ఉమ్మ డి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు రాపూరు స్థానికులు మేరీగ మురళీధర్ ఆదేశాల తో, పాప కన్ను బాబాయి అబ్బాయి లైన, పాపకన్ను మధుసూధన రెడ్డి, పాపకన్ను దయాకర్ రెడ్డి, ప్రత్యక్ష పర్యవేక్షణలో దుగ్గిరె డ్డి నరసింహారెడ్డి, బోద్దు మధు సూదన్ రెడ్డి,శ్రీహరి రెడ్డి,ఏపూరు గోపాల్ రెడ్డి,మండల,గ్రామ వైసిపి నాయకులు జగ నన్న నువ్వే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా నువ్వేమా నమ్మకం జగన్ అని ప్రతికుటుం బ సభ్యులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించి ఇంటి యజమాని అంగీ కారంతో డోర్ స్టిక్కర్, మొబైల్ స్టిక్కర్ అంటించి 8296082960 మొబైల్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ యువ నాయకులు, మండల గ్రామ నాయకులు వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

రైతుల కల నెరవేర్చిన మంత్రి కాకాణి

విశాలాంధ్ర -మనబోలు: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారం తో జట్లకొండూరు పంచాయతీ లోని ఏపీ రాష్ట్ర గిడంగుల సంస్థ గౌడన్ లో చటుపక్కన ఉన్న రైతులు తమ వడ్లను నిల్వ చేసుకొనుటకు వీలుగా బాడుగ పద్ధతిలో రైతులకు వసతి కల్పిస్తున్నారని జట్ట కొండూరు ఉప సర్పంచ్ ఆవల తులసి రామ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో రైతులు తమ వడ్లను నిల్వ చేసుకొనుటకు వీలు లేక తక్కువ ధరలకే వడ్లను అమ్ముకోవడం జరిగిందని, ఇప్పుడు ఆ సమస్య లేకుండా రైతులు నష్టపోకుండ వడ్లు నిల్వ చేసుకుని ఎక్కువ రేట్ లు వచ్చినపుడు అమ్మాకం చేసుకోవడం వల్ల రైతులు ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. నేడు మడమనూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కొండూరు జనార్దన్ రెడ్డి 400 పుట్లు ని ఈ గోడౌన్ లో నిల్వ చేసుకుంటున్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి మనుబోలు మండల చుట్టుపక్కన వున్న రైతులు ఎల్లవేళలా రుణపడి వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల తులసిరామ్ యాదవ్ జట్లకొండూరు వైస్ ప్రెసిడెంట్, ఆర్ఎంటి రమణయ్య, మేనేజర్ కుమార్, వంశీ రెడ్డి, డిఇ ఆనంద్ రెడ్డి, జెఎ విజయకుమార్, డిఈవో ప్రసన్న, ఎఇ రుక్మ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విజయవంతంగా 'మా నమ్మకం నువ్వే జగన్ -జగనన్నే మా భవిష్యత్తు'



విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కందు కూరు నియోజక వర్గం లోని వలేటి వారిపాలెం మండ లంలోని వలేటివారి పాలెం గ్రామసచివా లయం కోడ్‌నెంబర్. 10890094 పరిధిలోని బండివారి పాలెంలో సచి వాలయ కన్వీనర్లు, గ్రామ నాయ కులు, గృహసారధులు గడపగడపకు తిరిగి జగనన్నే మా భవిష్యత్తు- నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్య క్ర మాల గురించి గత ప్రభుత్వం పరిపాలన గురించి, జగనన్న ప్రభు త్వం పథకాల తేడా గురించి వివరించి ప్రతి ఇంటికి తిరిగి జగనన్న ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి పొందు తున్నారు? అని వారికి వివరిస్తూ గృహ యజమానుల నుండి అంగీకారంతో గృహాలకు జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను ఇంటికి అంటిస్తూ, కరపత్రాలు ఇచ్చి మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రి ని చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పరిటాల వీరాస్వామి, గురిజాల క్రిష్టయ్య, కుంబాల క్రాంతి కుమార్, కట్టా హనుమంతురావు, గుత్తా గోపి, గుత్తా ఆంజనేయులు, చప్పిడి రాధా కృష్ణ, పెయ్యల ఆంజనేయులు, పరిటాల సింగయ్య, దాసరి సింహాద్రి, ఆరేటి మాధవరావు, గాలం నాగేశ్వరరావు, దుద్దూరి అనిల్, నలగట్ల బ్రహ్మయ్య, పొట్లేళ్ల అంజయ్య, పిన్నిక పెదఅంజయ్య, గృహసారథులు వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర- ఉదయగిరి: మండలంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పనులు కల్పిం చాలని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ పేర్కొ న్నారు. బుధవారం స్థానిక మండల ప్రజాప్రషద్ కార్యాలయ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్లో ఉపాధి ఆమె సిబ్బందితో సంక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి తప్పని సరిగా వంద రోజులు పని కల్పించాలని ఆయన అన్నారు. గతంలో 257 రూపాయల ఉపాధి హామీ వేతనంను 272 కు ప్రభుత్వం వేతనాన్ని పెంచిం దన్నారు. ఉపాధి హామీ కూలీలకు ఈ విషయం వివరించాలని సిబ్బందికి సూచించారు. కొలతల ప్రకారం కూలీలు పనిచేసి చేయాలన్నారు. గ్రామ సభలో ప్రతిపాదించిన పనులకు తమ అంచనాలు తయారు చేయాలన్నారు. పనులను అందు బాటులోకి తీసుకొని రావాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఉదయం 11 గంటల లోపే ఉపాధి ఆమె పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధి హామీ ఏపీ శ్రీనివాసరావు, క్షేత్ర సహాయాలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన సీనియర్ వైసీపీ నాయకులు అడపాల

విశాలాంధ్ర-మనుబోలు: వ్యవ సా య, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కు మనుబోలు మండలం వెంకన్న పాలెం గ్రామ వైసిపి సీనియర్ నాయకులు అడపాల శివ కుమార్ రెడ్డి బుధవారం ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కాకా ని గోవర్ధన్ మంత్రి గా ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రిగా మన ఆంధ్ర రాష్ట్ర రైతాంగ ముద్దుబిడ్డగా కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నకి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే అహర్నిశలు శ్రమిస్తూ ముఖ్యంగా సర్వేపల్లి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడుతూ ముందుకు సాగుతున్న మా అన్న కాకాణి అన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు.

నాడు నేడు పనులు పరిశీలించిన ఈఈ

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపా దు మండలం చిలకపాడు జడ్పీ హైస్కూల్లో నాసిరకంగా నాడు నేడు పనులు నాసిరకంగా జరుగు తున్నట్టు ఆరోపణలు రావడంతో జిల్లా సర్వశిక్ష అభియాన్ ఈ ఈ శ్రవణ్ చిలక పాడు హైస్కూల్లో జరు గు తున్న నాడు నేడు పనులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాడు నేడు పనులకు విని యోగిస్తున్న సిమెంటును, ఇటుకను ఆయన పరిశీలించారు. సిమెంటు, ఇటుకలు, ఇసుక నాసి రకంగా ఉండడంతో నాడు నేడు పనులకు వినియోగించవద్దని సూచిం చారు. అంతేకాక సిమెంటును, ఇటుకను పరీక్షించేందుకు నెల్లూరు ల్యాబ్ కు పంపించారు. పాఠశాల లోని చెట్లను అక్రమంగా నరికి స్కూల్ చైర్మన్ అమ్ముకున్నారని స్థానికులు అయన దృష్టికి తీసుకెళ్లారు. నాడు నేడు పనుల్లో నాణ్యత తగ్గితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సైదాదుపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వంలో నేదురుమల్లి, మేరిగ



విశాలాంధ్ర-రాపూరు: రాపూరుమండలంలోని సైదాదు పల్లిలో తిరుపతి జిల్లా వైసీపీ అ ధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వ య కర్త నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి, రాపూరు స్థానికులు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల మేరిగ మురళీధర్ రాపూరు మండలంలోని రాపూరు మేజర్ పంచాయ తీ లోని సచివాలయం-2 సైదాదు పల్లి స్థానికులు రాపూరు మండల జె.సి.ఎస్ ఇంచార్జి దందోలు లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో మూడు గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, వైసీపీ సీనియ ర్ నాయకులు, వైసీపీ అభి మానులు, వాలంటీర్లు, గృహ సారధులు, సోషల్ మీడియా కన్వీనర్లు ఇతర నాయకులు పాల్గొన్నారు.

రాపూరులో జ్యోతి రావు పూలే జయంతి



విశాలాంధ్ర-రాపూరు: రాపూరుమండ ల కార్యాలయంలో జ్యోతి రావు పూలే 197 వ జయంతి వేడుకలు ఎంపిడి ఓ కార్యాలయంలో ఎంపిడిఓ వీర్రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భం గా కుమ్మరి గుంట ప్రసన్న తాత్కాలిక మండల పరిషత్ అధ్యక్షు రాలు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచల కోన పాలకవర్గ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ సిబ్బంది ఎంపీటీసీ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర-రాపూరు: బీజేపీ ఆవిర్భావ దినో త్సవ సందర్భంగా సామాజిక న్యాయ వారోత్స వాలు ఓబీసీ మోర్చా పర్యవేక్షణ లో రాపూరులో జ్యోతి రావ్ పూలె 197 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించామని మండల బిజెపి అధ్యక్షులు దూడలపెంచలయ్య తెలిపారు. పూలె గురించి ప్రజలలో అవగాహన కలిపించామని తెలిపి, ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సామర్ల జయసింహ, మండల ప్రధాన కార్యదర్శి తిక్కమనేని వెంకటరత్నం, ప్రదీప్, ఆదిరెడ్డి, కృపావతి, బుజ్జమ్మ, తదితర నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

15న అయ్యప్ప దేవస్థానంలో కేరళ సంప్రదాయ ఉగాది మహోత్సవం

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: స్వామి అయ్యప్ప దేవస్థానం నెల్లూరు నగరం వేదయ పాలెంలోని స్వామి అయ్యప్ప దేవస్థానంలో ఏప్రిల్ 15వ తేదీ శనివారం అయ్యప్ప స్వామి వారి విషుకని కేరళ సంప్రదాయ ఉగాది దర్శనం ఉదయం 5 గంటల నుండి నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో వివిధ రకమైన ఫలాలు, కూరగాయలు, ధాన్యాలు అలంకరణలతో స్వామి అయ్యప్ప స్వామి సర్వ అలంకరణ భూషితుడై భక్తులకు దర్శనమిస్తారు. ఈ సందర్భంగా స్వామి దర్శనానంతరం అయ్యప్ప స్వామి పక్షాన మేల్ శాంతి వారు భక్తులకు రొక్కం(చిల్లర నాణెం) ప్రసాదంగా ఇవ్వనున్నారు. ఉదయం 10.30 గంటలకు స్వామికి నవకా భిషేకం, విశేష పుష్పాభిషేకం, అర్చనలు, మహా హారతి తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం వితరణ చేస్తామని అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గద్దం రత్నయ్య ,కమిటీ సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం దృష్టికి లక్ష విజ్ఞాపనలు

పోస్ట్ కార్డులు, వాట్సప్ మెసేజీలు ద్వారా ఉద్యమం

-ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూ రు రూరల్ నియోజకవర్గ పరిధి లోని బారాషహీద్ దర్గా ప్రాంగణంలో కేటగిరి సమావేశం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో బారాషహీద్ దర్గా అభివృద్ధికి, ఆర్థిక అనుమతి మంజూరు కొరకు నెలరోజులలో లక్ష మందితో ఫోన్ల ద్వారా, టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా, వాట్సాప్ మెసేజ్ల ద్వారా, పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి ఫోన్ కు మెసేజులు పెట్టించే మరో పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. బారాషహీద్ దర్గా అభివృద్ధి కోసం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఆనం వివేకానంద రెడ్డి, మాజీ మంత్రి పొంగూరు నారాయణ, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ అనేక మంది ఈ బారాషహీద్ దర్గాకి తమవంతు తోడ్పాటు అందించారన్నారు. గత ఏడాది ఆగస్టు 8వ తేదీ 15 కోట్ల రూపాయలతో బారాషహీద్ దర్గా అభివృద్ధికి ముఖ్యమంత్రి జి.ఓవిడుదలచేసి 9 నెలలు గడిచినా దానికి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వక పోవడం దురదృష్టకరం అన్నారు. పవిత్ర బారాషహీద్ దర్గా అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకం లేకుండా, అందమైన సుందరమైన మసీదు నిర్మాణ ఆర్థిక అనుమతి కోసం ముఖ్యమంత్రి దగ్గర నుంచి అధికారుల వద్దకు చెప్పులు అరిగేలా తిరిగినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతోనే ఈ ప్రజా ఉద్యమాన్ని చేపట్టానని శ్రీధర్ రెడ్డి అన్నారు.

మా జగనన్న తోనే నేను..తుదిశ్వాస వరకు జగనన్నతోనే ప్రయాణం..

- మన్నెమాల సుకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డి వీరాభిమానిని అని, ఆయన మరణానంతరం జగనన్నతోనే నేను నడుస్తున్నానని, నాతుదిశ్వాస విడిచేవరకు, జగనన్నతోనే నా ప్రయాణం కొనసాగిస్తానని కావలి నియోజక వర్గానికి చెందిన మన్నెమాల సుకుమార్ రెడ్డి అన్నారు. తాను పార్టీ లో పదవుల కోసం కానీ, మరే ఇతర ప్రాపకాలకు కానీ ఆశించి పని చేయలేదని, చేయనని, పార్టీలో అర్హతను బట్టి పదవులు వస్తాయి..పోతాయి..రాజకీయంగా తనకు జన్మనిచ్చింది, గుర్తింపు ఇచ్చింది వైసీపీ అని తాను సగౌరవంగా తల ఎత్తుకుని చెప్పగలనన్నారు. తాను జగనన్న సైనికుడిని అని చెప్పగలిగిన ధైర్యం తనకు వుందని సుకుమార్ రెడ్డి తెలిపారు. అలాంటి తాను వేరే ఇతర పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నానని, పార్టీ మారే ఆలోచనలో ఉన్నానని నా ప్రమేయం లేకుండా కొన్ని ప్రసార మాధ్యమాలలో రావడం తనకు తీవ్ర మనస్థాపం కలిగించిందన్నారు. నేను ఎలాంటి వాడిని, నా మనస్తత్వం ఎలాంటిది అనే విషయం కావలి నియోజకవర్గ ప్రజలతో పాటు జిల్లా పార్టీ పెద్దలు అందరికి తెలుసు అన్నారు. తాను ఎవరితో ప్రయాణం చేసినా ఉన్నత విలువలతోనే కొనసాగానని, ఎన్ని సమస్యలు వచ్చినా కష్టాలు వచ్చినా, ప్రమాదాలు అంచు వరకు వెళ్లినా మాట తప్పలేదన్నారు. నమ్మిన వారికోసం కార్యకర్తల కోసం, వాళ్ళ బాగు కోసం మాట తప్పకుండా ఉండడం మా కుటుంబ పెద్ద వైసీపీ అధ్యక్షులు మా జగనన్న మాకు నేర్పిన సిద్ధాంతం అన్నారు. ఏది ఏమైనా ప్రతి కుటుంబంలో ఉండే సమస్యల్లా మా వైఎస్ఆర్ కుటుంబంలో కూడా చిన్న సమస్య వచ్చింది.. ఇది మా అంతర్గత సమస్య, దీని చక్కపెట్టడానికి ఇంట్లో పెద్దల్లా మా పార్టీ పెద్దలు వున్నారు. ఏది ఏమైనా పార్టీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి పార్టీ నిర్ణయం ఏదైనా శిరసావహిస్తాను కానీ, ఏ సమస్య వచ్చినా వై వైసీపీని వీడే ప్రసక్తే లేదు. నియోజక వర్గ ప్రజలకు, మీడియా మిత్రలకు తాను తెలిపేది ఏమంటే తాను శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎన్నికల గెలుపులో కీలకంగా పనిచేశానని, తనకు శాసన సభ్యులు అంతే గుర్తింపు ఇచ్చా ర న్నారు. ఈ విషయం నియోజకవర్గం లో ఎవరిని అడిగినా చెప్తారని, కానీ నేను పార్టీని, శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని అడ్డం పెట్టుకుని తప్పులు చేశానని ప్రచార మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసినప్పటికీ మౌనంగా ఉన్నాన న్నారు. అంటే తప్పుని అంగీకరించినట్లు కాదు. మీరు చేసిన దుష్ప్రచారానికి నేను నా కుటుంబ సభ్యులు తీవ్ర మనస్థాపానికి గురై ఈ రోజు మీకు వివరణ ఇస్తున్నానన్నారు. నాపై తప్పుడు ప్రచారం చేసేటప్పుడు కనీసం నిజానిజాలు విచారించకుండా, నన్ను కనీసం వివరణ అడగకుండా ఊహాగానాలు ప్రచారం చేస్తున్నారు. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలియ చేస్తూ మీడియా అనేది వాస్తవాలను తెలియచేయాలి.. నేనుతల్లి పాలు తాగి రొమ్ము గుద్దేవాడిని కాదు..నేను శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై పోటీ చేస్తాను అని జరిగిన ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. పార్టీ మారుతున్నాను అని, వారికి కోట్లు ఆఫర్లు చేస్తున్నాను అని ప్రచారం చేసి రాసిన వారికి నా సమాధానం ఏమంటే నేను ఎటువంటి పరిస్థితుల్లో 2024 లో మళ్లీ మా ప్రియతమ నేత వైసీపీ అధ్యక్షులు జగనన్నను ముఖ్య మంత్రిగా గెలిపించుకునే కార్యక్రమంలో తన వంతు కృషి చేస్తానని, పార్టీకి విధేయుడిగా ఉంటానని మనస్ఫూర్తిగా తెలుపుతున్నానని మన్నెమాల సుకుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

టీబీ రాకుండా నివారించొచ్చు

మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ రవీంద్ర రెడ్డి సిద్దు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: టీబీ వ్యాధి దీన్ని నయం చేయొచ్చు. రాకుండా నివారించొచ్చు అంటున్నారు మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ రవీంద్ర రెడ్డి సిద్దుఫెలోషిప్ ఇన్ ఇన్ఫెక్షస్ డిసెసెస్, జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్.. మెడికవర్ హాస్పిటల్, నెల్లూరు.వ్యవహారికంలో టీబీగా పిలుచుకునే క్షయ వ్యాధి వల్ల ఏటా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మరణానికి కారణం అవుతున్న పది ముఖ్య కారణాల్లో టీబీ ఒకటిగా నిలుస్తోంది. టీబీ గురించి అవగాహన పెంపొందించడం కోసం ఏటా మార్చి 24న 'వరల్డ్ ట్యూబర్‌క్యులోసిస్ డే'గా జరుపుకుంటున్నాం.ఈ వ్యాధి ముదిరితే బ్యాక్టీరియా మందులకు లొంగదు. వరల్డ్ టీబీ డే సందర్భంగా క్షయ వ్యాధి గురించి మనందరం తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలుక్షయ వ్యాధి ఈ తీవ్రమైన సమస్య ముఖ్యంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ చూపిస్తుంది. క్షయ వ్యాధిని కలిగించే బ్యాక్టీరియా, దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలోకి విడుదలయ్యే బిందువుల నుండి ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది. ఊపిరితిత్తులకి వచ్చే టీబీ శరీరంలోని ఇతర భాగాలైన బ్రెయిన్, వెన్నుపూస, కిడ్నీ, ఎముకలకి కూడా వ్యాపించే అవకాశం. ఈ సమస్య వచ్చినప్పుడు సాధారణంగా విపరీతమైన దగ్గు వస్తుంది. ముఖ్యంగా ఊపిరితిత్తుల్లో వచ్చినప్పుడు సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరం లోని ఇతర భాగాలకు వచ్చినప్పుడు దగ్గు అంతగా ఇబ్బంది పెట్టదు. కానీ, ఆ భాగాలకు సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయి. మైకోబ్యాక్టీరియమ్ ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా కారణంగా వచ్చే టీబీ గాలి ద్వారా ఓ వ్యక్తి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఈ సమస్య ఎవరికైనా వస్తుంది. కొన్ని కారణాల వల్ల వ్యాధి వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారు అంటే హెచ్‌ఐవీ, షుగర్ వ్యాధి కంట్రోల్ లేని వారికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు రెగ్యులర్గా ఆల్కా హాల్ తీసుకోవడం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకి బానిసైన వారికి, కొన్ని రకాల క్యాన్సర్ వ్యాధి గ్రస్తులకి, స్టెరాయిడ్స్ వాడేవారికి, సరైన పోషకాహారం తీసుకోని వారికి, ఛాతికి సంబంధించిన సమస్యలు ఉన్నవారికి త్వరగా ఈ సమస్య వస్తుంది. టీబి వ్యాధి నాడీ వ్యవస్థను చాలా విధాలుగా దెబ్బతీస్తుంది. కొన్నిసార్లు ఈ సమస్య ఎలాంటి లక్షణాలు చూపించదు. కొన్ని కేసుల్లో మాత్రం..దగ్గు, జ్వరం, ఆకలి లేక పోవడం బరువు తగ్గడం, తలనొప్పి, వాంతులు, చూపు మందగించడం, పక్షవాతం, తరచుగా జ్వరం, త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు, చలి కఫంతో కూడిన దగ్గు మూడు, అంతకంటే ఎక్కువ వారాలు ఉండడం, క్షయవ్యాధి మూత్రపిండాలు, వెన్నెముక, మెదడు సహా మీ శరీరంలోని ఇతర భాగాలను కూడా ప్రభావితం చేయొచ్చు. టీబికి ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారు ఏ పరిస్థితిలోనైనా డాక్టర్ సలహా లేకుండా మెడిసిన్ ఆపొద్దన్నారు. ఇది పరిస్థితిని మరింత దిగజార్చి ఎండిఆర్‌కి దారి తీయొచ్చు. మందులతో పాటు సరైన పోషకాహారం తీసుకోవడం, వర్కౌట్, చెడు అలవాట్లకి దూరంగా ఉంటూ ఇమ్యూనిటీ పెంచుకోవడం, డాక్టర్ సలహాతో సరైన జీవనవిధానాన్ని పాటించడం చాలా ముఖ్యం.